TELTEL/2021/81079 ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

| శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 | AKSHARA VIJETHA Telugu Daily | సంపుటి : 4 | సంచిక : 186 | వెల : రూ. 6.00 | పేజీలు : 06 |
|---|---|---|---|---|---|


## గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల.. జులై 28న మెయిన్స్

గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ బుధవారం (ఏప్రిల్ 10) ప్రకటించింది. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. జులై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జరగనుందని తెలిపింది. 1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. గత ఏడాది డిసెంబర్ 7న గ్రూప్ -2 నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఏడు వారాల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలీను ఏపీపీఎస్సీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 899 పోస్టులకి గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు.

మొత్తం 4,04,037 మంది అభ్యర్థులు గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 92 వేల మంది క్వాలిఫై అయ్యారు. త్వరలోనే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఫలితాలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించనుంది.

## ఓ విధానమూ లేదు... నినాదమూ లేదు.. 'ఆరోపణలే అజెండా'!



- **2014-19** మధ్య తాను చేసిందేమీ లేక... చంద్రబాబు దుష్ప్రచారం
- విధ్వంస పాలన, రాష్ట్రాన్ని నాశనం చేశారు... అంటూ రోజూ అరుపులు
- అంటే ఏంటో... రాష్ట్రాన్ని ఏం నాశనం చేశారో చెప్పే పరిస్థితే లేదు బడులను బాగు చేసి, విద్యా వ్యవస్థను సంస్కరించటం విధ్వంసమా?
- నిరుపేదలందరికీ వైద్యాన్ని అందుబాటులోకి తేవటం నాశనం చేయటమా? సాగును బాగు చేసి, రైతన్నకు భరోసా ఇవ్వటం రాష్ట్రాన్ని దెబ్బతీయటమా?
- ఐదేళ్లలో దాదాపు 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన చరిత్ర ఎవరికైనా ఉందా?

## లిక్కర్ కేసులో మరో పరిణామం

-జైలులో ఉన్న కవితను అదుపులోకి తీసుకున్న సీబీఐ




ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొద్దిరోజుల కిందట కవితను ఈడీ అరెస్ట్ చేయగా తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే జైలులో ఉన్న కవితను సీబీఐ కస్టడీలోకి తీసుకుంది. కవితను అదుపులోకి తీసుకున్న సీబీఐ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టనుంది. మనీ ల్యాండరింగ్ కేసులో కస్టడీలోకి తీసుకొని విచారించనుంది. లిక్కర్ కేసుకు సంబంధించి విచారించనుంది.

**ఇటీవలే కోర్టు అనుమతి :**

%ప్రస్తుతం తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐ.. ఇటీవలే ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయగా%ా% దీనిపై విచారించిన న్యాయస్థానం కవితను విచారించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సీన్ లోకి సీబీఐ ఎంట్రీ అయింది. లిక్కర్ కేసులో కవితను విచారించి%ా% స్టేట్ మెంట్ రికార్డు చేయనున్నారు. లిక్కర్ కేసులో మార్చి 15వ

(- మిగిలినది 2వ పేజీలో )

## ధోనీ బిజినెస్ పార్ట్‌నర్ అరెస్ట్



ధోనీ మాజీ బిజినెస్ పార్టనర్ మిహిర్ దివాకర్‌ను జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనుమతి లేకుండా తన పేరును క్రికెట్ అకాడమీల కోసం వాడుకున్నారని రాంచీ జిల్లా కోర్టులో 3 నెలల కిందటే దివాకర్‌తోపాటు సౌమ్యా దాస్‌పై ధోనీ ఫిర్యాదు చేశాడు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు జైపూర్‌లో పోలీసులు దివాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆర్కా స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అతడు డైరెక్టర్‌గా ఉన్నారు. సౌమ్యా దాస్ పరారీలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలను ఏర్పాటు చేయడానికి దివాకర్‌కు చెందిన ఆర్కా స్పోర్ట్స్ అండ్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సంస్థ 2017లో ధోనీతో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం ఆర్కా స్పోర్ట్స్.. ఫ్రాంఛైజీ ఫీజులు, లాభాల్లో వాటాను క్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే దివాకర్ కంపెనీ ఒప్పందంలోని షరతులను పాటించలేదు. దీనిపై ఆర్కా స్పోర్ట్స్‌కు చెందిన మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌తో ధోనీ పలుమార్లు చర్చలు జరిపాడు. అయినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆ ఒప్పందం నుంచి ధోనీ బయటికొచ్చాడు. 2021 ఆగస్టు 15న ఆర్కా స్పోర్ట్స్‌కు ఇచ్చిన అథారిటీ లెటర్‌ను కూడా రద్దు చేసుకున్నాడు. అనంతరం పలుమార్లు దివాకర్‌కు లీగల్ నోటీసులు పంపించాడు ధోనీ. అయినప్పటికీ అటువైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కోర్టును ఆశ్రయించాడు. మిహిర్ దివాకర్, సౌమ్యపై రాంచీ కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశాడు. ఒప్పందాన్ని ఉల్లంఘించి ఆర్కా స్పోర్ట్స్ చేసిన మోసం కారణంగా తనకు రూ.15కోట్ల నష్టం వచ్చినట్లు ధోనీ పేర్కొన్నాడు. దీంతో వారిద్దరిపై క్రిమినల్ కేసు నమోదైంది. తాజాగా కోర్టు ఆదేశాలతో నిందితుడు దివాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## 'మూడో దశ' ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం




మూడో దశ లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలుకానుంది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఉదయం విడుదల చేయనుంది. దేశంలో మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తొలి దశ, రెండో దశకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. మూడో దశ నామినేషన్ల స్వీకరణ శుక్రవారం మొదలై, వచ్చే శుక్రవారం(ఈ నెల 19)తో ముగియనుంది. 20న నామినేషన్ల పరిశీలన ఉండగా, 22న ఉపసంహరణకు అవకాశం ఇవ్వనుంది.

(- మిగిలినది 2వ పేజీలో )

## కాళేశ్వరంపై కాంగ్రెస్ వెనుకడుగు రిపేర్లకు ఆదేశం..!




కాంగ్రెస ప్రభుత్వం ఎట్టకేలకు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఓ అడుగు వెనక్కి వేసినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంతో కాళేశ్వరం ప్రాజెక్టు అవసరాన్ని గుర్తించినట్లు సమాచారం. మొన్నటివరకు నిపుణుల నుంచి నివేదిక వచ్చే వరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎలాంటి రిపేర్లు చేయబోమని ఖరాకండిగా చెప్పిన ప్రభుత్వ పెద్దలు.. ఇప్పుడు మరమ్మతులకు ఆదేశించారు. వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడానికి వీలుగా కాళేశ్వరం బ్యారేజీలకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని కాంట్రాక్టు సంస్థలకు సూచించారు %జుచీజ%. డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక వచ్చిన తర్వాత శాశ్వత మరమ్మతులు చేయనున్నారు.

(- మిగిలినది 2వ పేజీలో )

## 'ఇదేం మీ తాతల ఎస్టేట్ కాదు.. నన్ను భయపెట్టలేరు'



-కంగన ఫైర్

మ్లా: హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి భాజపా లోక్‌సభ అభ్యర్థిగా బరిలో దిగిన సినీనటి కంగనా రనౌత్ ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. ఇటీవల తలెత్తిన బీఫ్ వివాదం నేపథ్యంలో 'కంగన కాంట్రవర్సీ క్వీన్' అంటూ విమర్శించిన కాంగ్రెస్ నేత, హిమాచల్‌ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్‌కు ఆమె దీటుగా కౌంటర్ ఇచ్చారు. హిమాచల్‌ప్రదేశ్ ఆయన తాతల ఎస్టేట్ ఏమీ కాదని, తనను బెదిరించి వెనక్కి పంపించలేరన్నారు. గురువారం మండి అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కంగన మాట్లాడుతూ.. ''నన్ను బెదిరించి వెనక్కి పంపించడానికి హిమాచల్ ప్రదేశ్.. మీ తండ్రి, తాతల ఎస్టేట్ కాదు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ నవ భారత్'' అన్నారు.

(- మిగిలినది 2వ పేజీలో )

## ఇజ్రాయెల్‌కు 6,000 మంది భారత కార్మికులు



హమాస్‌తో ఘర్షణల వల్ల ఇజ్రాయెల్ నిర్మాణ రంగాన్ని కార్మికుల కొరత వేధిస్తోంది. దీంతో విదేశాల నుంచి శ్రామికులను ఆహ్వానిస్తోంది. అందులో భాగంగా ఏప్రిల్, మేలో భారత్ నుంచి 6000 మంది కార్మికులు అక్కడికి చేరుకోనున్నట్లు స్థానిక ప్రభుత్వం ప్రకటించింది. ప్రయాణ ఖర్చుల్లో రాయితీ ఇవ్వాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థికశాఖ, నిర్మాణశాఖ సంయుక్తంగా నిర్ణయించాయి.

## సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల

- బీజేపీ చీఫ్ జేపీ నడ్డా మోడీ కీ హామీ
- వికసిత్ భారత్.. వికసిత్ సిక్కిం
- 74 పేజీల మేనిఫెస్టోని విడుదల
- 25వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ
- రూ.500 కోట్ల అగ్రి ఇన్ ప్రా మిషన్, మల్టీ మోడల్ ఇన్




సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా మోడీ కీ హామీ.. వికసిత్ భారత్.. వికసిత్ సిక్కిం పేరుతో 74 పేజీల మేనిఫెస్టోని విడుదల చేశారు. అందులో రూ.500 కోట్ల అగ్రి ఇన్ ప్రా మిషన్, మల్టీ మోడల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్ మెంట్, వరల్డ్ క్లాస్ ఐఐఎం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్ మెంట్ సహా 25వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. సిక్కిం ప్రజల హక్కుల పరిరక్షణకు భరోసా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 371ఎఫ్ కు బీజేపీ కట్టుబడి ఉంటుందని పేర్కొంది. రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లోని భూటియా, లెప్చా, లింబు భాషలను చేర్చుతామని కమలం పార్టీ హామీ ఇచ్చింది. గతనెలలో సిక్కిం అధికార పార్టీ సిక్కిం క్రాంతికారి మోర్చాతో విడిపోయింది బీజేపీ. ఈసారి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనుంది కాషాయ పార్టీ. సిక్కింలోని 32 అసెంబ్లీ స్థానాలు ఉండగా 14 స్థానాల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తోంది.

(- మిగిలినది 2వ పేజీలో )

## టికెట్ రద్దయితే.. రైల్వేకు పండగే



2022-23 సంవత్సరంలో టికెట్ క్యాన్సిలేషన్, క్లర్కేజ్ చార్జీల ద్వారా రూ.2,109.74 కోట్ల ఆదాయం వచ్చిందని రైల్వే బోర్డు వెల్లడించింది. అదేవిధంగా 2023 ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకూ రూ.1,762.62 కోట్లు జమ అయింది. అంటే గతేడాదితో పోలిస్తే.. 2023-24లోనూ పూర్తి లెక్కలు తేలాక రూ.2,200 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అక్షర విజేత



# ఓ విధానమూ లేదు... నినాదమూ లేదు.. 'ఆరోపణలే అజెండా'!

అమరావతి: రాష్ట్రంలో 2014-19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు చేసిన మంచి ఒక్కటీ లేకపోవడంతో టీడీపీ- జనసేన-బీజేపీ కూటమి నేతలకు ప్రజల్లోకి వెళ్లేందుకు మొహం చెల్లడంలేదు. నాడు కూడా కూటమికి నేతృత్వం వహించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు 650కి పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కనీసం పది శాతం హామీలను కూడా అమలు చేయకుండా దారుణంగా వంచించడంతో ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ ఎన్ని వాగ్దానాలు గుప్పించినా ప్రజలు నమ్మని పరిస్థితి నెలకొంది. దీంతో అజెండా లేని కూటమి నేతలు వచ్చి అబద్దాలు వల్లిస్తూ సీఎం వైఎస్ జగన్పై బురద చల్లడమే ఏకైక లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేయడంతోపాటు కూటమి దోపిడీతో 2019 మే 29 నాటికి వెంటిలేటర్ కి చేరిన రాష్ట్రాన్ని సుపరిపాలనతో శరవేగంగా పునర్నిర్మిస్తున్న సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వసనీయత రోజురోజుకూ పెరుగుతోంది. నిన్న వరుసగా సిద్ధం సభలు, నేడు మేమంతా సిద్ధం బస్సు యాత్రతో మరోసారి వైఎస్సార్సీపీ ప్రభంజనం ఖాయమని పసిగట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి ఉనికి చాటుకోవడం, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న టీడీపీ మనుగడ కోసమే బురద జల్లుతున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.. గ్రామ, వార్డు సచివాలయాలు-వలంటీర్ల వ్యవస్థ, జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ద్వారా పరిపాలనను వికేంద్రీకరించిన సీఎం జగన్ ప్రభుత్వ సేవలను ఇంటి గుమ్మం వద్దకే అందించే నూతన ఒరవడికి దేశంలో తొలిసారిగా నాంది పలికారు. ప్రజాభిమానం పొందిన వలంటీర్లపై మొన్నటి వరకు తూలనాడిన చంద్రబాబు ఇప్పుడు తనకు మాత్రమే సాధ్యమైన 'యూ' టర్న్ తీసుకుని వ్యవస్థను కొనసాగిస్తామని ప్రకటించడం ద్వారా వైఎస్ జగన్ ప్రభుత్వానికి కితాబిచ్చారు.

# 'ఇదేం మీ తాతల ఎస్టేట్ కాదు.. నన్ను భయపెట్టలేరు'

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, విక్రమాదిత్య సింగ్‌లను కంగన 'పప్పూ'గా పేర్కొన్నారు. ఢిల్లీలో బడా పప్పు ఒకరు ఉన్నారన్న ఆమె.. హిమాచల్‌లో ఛోటా పప్పు తాను బీఫ్ తింటానని చెబుతున్నారని మండిపడ్డారు. తాను బీఫ్ తిన్నట్లు ఆధారాలు ఎందుకు చూపడంలేదని ప్రశ్నించారు. ఆయుర్వేదిక్, యోగా లైఫ్‌స్టైల్‌ను అనుసరిస్తున్నానన్నారు. అబద్ధాలు చెప్పడంలో విక్రమాదిత్య నంబర్ వన్ అని విమర్శించారు. తన తల్లిదండ్రుల సాయం లేకుండానే సినీ పరిశ్రమలో పేరు తెచ్చుకున్న విషయాన్ని గుర్తు చేసిన ఆమె.. ప్రజలకు సేవచేయాలన్న కోరికతో నే రాజకీయాల్లోకి వచ్చినట్టు చెప్పారు.

**అలా చేస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా!**

ఉగాది నవరాత్రుల్లో యావత్ దేశం ఆడబిడ్డలను పూజిస్తోందని, అయినా కాంగ్రెస్ నేతల మహిళా వ్యతిరేక ఆలోచనల్లో మార్పు రావడంలేదన్నారు. తన సినిమాలోని ఒక్క సీన్ అయినా విజయవంతంగా చేయాలని విక్రమాదిత్య సింగ్‌కు సవాల్ విసిరారు. అలా చేయగలిగితే రాజకీయాల నుంచి తప్పుకోవడమే కాదు.. దేశం వదిలి వెళ్తానంటూ సవాల్ చేశారు. నటులు కళను ఎంచుకోరని.. కళే వారిని ఎంచుకుంటుందని పేర్కొన్నారు. బాలీవుడ్‌లో తనకు ఎదురైన బెదిరింపులు, అనుభవాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు బెదిరింపు నోటీసులు పంపి కటకటాల్లోకి నెట్టినా ఏమీ చేయలేకపోయారన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే.. కుమారులతో పోటీగా కూతుళ్లు అన్ని రంగాల్లో పోటీపడే సమాజానికి ఆదర్శంగా నిలుస్తానన్నారు. మనాలీయే తన నివాసమని.. అక్కడే ప్రశాంత జీవితం గడపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

**అసలు విక్రమాదిత్య ఏమన్నారు?**

కంగన "వివాదాల రాణి" అని విక్రమాదిత్య సింగ్ అన్నారు. ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్లపై ఎప్పటికప్పుడు ప్రశ్నలు తలెత్తుతుంటాయని వ్యాఖ్యానించారు. బీఫ్ తిననంటూ ఇటీవల కంగన చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఆయన.. "ఆమెకు బుద్ధి ప్రసాదించాలని రాముడిని ప్రార్థిస్తున్నా. ఆమె దేవ్‌భూమి హిమాచల్ నుంచి బాలీవుడ్‌కు స్వచ్ఛంగా తిరిగి వస్తుందని ఆశిస్తున్నా.. ఎందుకంటే ఆమెకు ఏమీ తెలియదు. ఆమె ఎన్నికల్లో గెలవరు" అని వ్యాఖ్యానించారు.

# 'ఒవైసీ సోదరులు ఉండే ఏరియాల్లో హిందువులను ఖాళీ చేయించారు'



ఎన్నికల వేళ కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ఒవైసీ సోదరులు నివాసం ఉంటే ఏరియాల్లో హిందూ కుటుంబాలను ఖాళీ చేయించారని కీలక ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎమ్ఐఎమ్ మూడు పార్టీలు ఒక్కటే అని అన్నారు. గతంలో బీఆర్ఎస్ అడుగులకు ఎమ్ఐఎమ్ మడుగులు ఒత్తింది.. ఇప్పుడు కాంగ్రెస్ పక్కన చేరిందని విమర్శించారు. ఎమ్ఐఎమ్‌కు రెండు అజెండాలు ఉంటాయని అన్నారు. చీకటి వ్యాపారం, బీజేపీని ఓడించడం ఈ రెండే ఎమ్ఐఎమ్ లక్ష్యమని తెలిపారు. ఈ మూడు హిందూ వ్యతిరేక పార్టీలే అన్నారు. వాటి డీఎన్ఏ ఒక్కటే కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్నటి వరకు ఒవైసీ సోదరులు ఇద్దరూ రాహుల్ గాంధీని తిట్టారు.. ఇప్పుడు అవసరానికి కాంగ్రెస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారని సీరియస్ అయ్యారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి, మతకల్లోలాలే ఉంటాయన్నారు. దేశానికి సుస్థిరమైన పాలన అందించడానికి నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ లోక్ సభ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకోవాలని ప్రజలకు సూచించారు. దేశంలోని 140 కోట్ల ప్రజల మద్దతుతో గెలిచేది ప్రధాని నరేంద్ర మోడీనేనని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# అధికారంలోకి వస్తే ఒక్క దెబ్బతో పేదరికాన్ని తొలగిస్తాం

**- రాహుల్ గాంధీ**



కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఒక్క దెబ్బతో పేదరికాన్ని నిర్మూలిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. గురువారం రాజస్థాన్ ఎన్నికల ర్యాలీలో తమ పార్టీ పేదరికంలో ఉన్న కుటుంబం నుంచి ఒక మహిళకు రూ. లక్ష బదిలీ చేయడం ద్వారా 'ఖటాఖట్ ఖటాఖట్'(హిందీ యాస) ద్వారా దేశం నుంచి పేదరికాన్ని తొలగిస్తుందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉంటే ప్రతి ఏటా రూ. లక్ష(నెలకు రూ. 8,500) బదిలీ చేస్తామన్నారు. 'న్యాయ్ పాత్ర ' పేరుతో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలోని మహిళకు ఆర్థిక స్థిరత్వం, ఆదరణ కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

ఇదే సందర్భంలో దేసంలోని రైతులు డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధర, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలకు సంబంధించి రాహుల్ గాంధీ అధికార బీజేపీపై విమర్శలు చేశారు. భారత్‌లోని 70 కోట్ల మంది ప్రజల కంటే 22 మంది ఎక్కువ సంపదను కలిగి ఉన్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రైతులు ఎంఎస్‌పీని డిమాండ్ చేస్తున్నారు. యువతకు ఉపాధి చాలా అవసరం, మహిళలు ధరలు పెరుగుదల నుంచి ఉపశమనం కోరుతున్నారు. రైతులను ఉగ్రవాదులంటూ ప్రధాని మోడీ కనీస మద్దతు ధర ఇచ్చేందుకు నిరాకరించారు. భారత చరిత్రలో తొలిసారుగా రైతులు పన్నులు చెల్లిస్తున్నారని అన్నారు. వెనుకబడిన వర్గాలు, రైతులు, పేదల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై మాట్లాడటం ఇష్టం లేకనే బీజేపీ దృష్టి మళ్లిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్, పీఎం కేర్స్ ఫండ్, అదానీ మెగా స్కామ్ వంటి భారీ కుంభకోణాలకు మోడీ ప్రభుత్వం పాల్పడింది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా అవినీతిపరులకు 'మోడీ వాషింగ్ మెషిన్' నుంచి క్లీన్ చిట్ లభిస్తోంది. మోడీ ప్రభుత్వం ఒక అవినీతి ప్రభుత్వం. ప్రధాని మోడీ పర్యవేక్షణలోనే ఈ అవినీతి జరుగుతోందని రాహుల్ గాంధీ తీవ్రారోపణలు చేశారు.

# లిక్కర్ కేసులో మరో పరిణామం

ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ లో పలు అంశాలను పేర్కొంది. కవిత చార్టర్డ్ అకౌంటెంట్, మరో నిందితుడు బుచ్చిబాబు గోరంట్ల మొబైల్ ఫోన్ నుంచి లభించిన వాట్సాప్ చాట్‌లు, విచారణలో లభించిన కొన్ని పత్రాలు, ఫోన్‌ల ఆధారంగా కవితను విచారించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించింది. నిజానికి ఈడీ అరెస్ట్ కంటే ముందు నుంచే%ా% కవితకు పలుమార్లు సీబీఐ నోటీసులు ఇస్తూ వచ్చింది. అయితే సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ పెండింగ్ లో ఉండటంతో కవిత విచారణకు హాజరుకాలేదు. పెండింగ్ లో ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ%ా%సీబీఐకి సమాచారం ఇచ్చారు కవిత. కానీ విచారణకు మాత్రం హాజరు కాలేదు. ఇక ఈ లిక్కర్ కేసులో ఇప్పటివరకు ఈడీ దాఖలు చేసిన ఆరు ఛార్జ్ షీట్లలో కవితపై అధికారికంగా అభియోగాలు మోపనప్పటికీ%ా% కీలక వ్యక్తిగా ప్రస్తావిస్తూ వచ్చింది. మాస్టర్ కీ ఆమెనంటూ కోర్టుకు సమర్పించిన పలు పత్రాల్లో పేర్కొంది. "సౌత్ గ్రూప్" ను లీడ్ చేయటంలో ఆమె ప్రధాన సూత్రదారి అని తెలిపింది. ఇరువైపు వాదనలు వింటున్న కోర్టు%ా% ఇటీవలే కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను కూడా తిరస్కరించింది.

ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమల్లో అవకతవకలు జరిగాయని ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆప్ నేతలతో పాటు ఎమ్మెల్సీ కవితకు పలుమార్లు సమన్లు ఇచ్చి విచారించింది. ఈ కేసు విచారణలో భాగంగా ఈ నెల 15న హైదరాబాద్ లోని కవిత ఇంట్లో ఈడీ అధికారులు(%జుణ ఘుఅం%) సోదాలు నిర్వహించారు. అనంతరం కవితను అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారు. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ప్రవేశపెట్టారు. కోర్టు ఆమెకు మార్చి 23 వరకు ఈడీ కస్టడీ విధించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను అధికారులు విచారించారు. కవిత బెయిల్ పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు%ా% జ్యూడిషియన్ రిమాండ్ ను విధించింది. దీంతో ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కవితకు ఇప్పటివరకు ఊరట దక్కలేదు. ప్రస్తుతం సీన్ లోకి సీబీఐ ఎంట్రీ ఇవ్వటంతో%ా% మరిన్ని పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

# సైనిక్ స్కూళ్లపై కాంగ్రెస్ వి తప్పుడు ఆరోపణలు

**- వివరణ ఇచ్చిన కేంద్రం**



సైనిక్ స్కూళ్ల ప్రైవేటీకరణపై రాష్ట్రపతి ముర్ముకు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే లేఖ రాశారు. దేశంలోని సైనిక్ స్కూళ్లను ప్రైవేటీకరించే ఆలోచనను కేంద్రం విరమించుకోవాలని లేఖలో కోరారు.ప్రైవేటీకరణ కోసం కుదుర్చుకున్న ఒప్పందాలు రద్దు చేయాలన్నారు. రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోని స్వతంత్ర సంస్థ ద్వారా దేశంలో 33 సైనిక్ స్కూళ్లు పనిచేస్తున్నాయన్నారు ఖర్గే. ఇంతవరకు సైనిక దళాలు, వాటి అనుబంధ సంస్థలు పాలిటిక్స్ కు దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. సైనిక్ స్కూళ్లను ప్రైవేటీకరిస్తే వాటిపైనా రాజకీయాల ప్రభావం పడుతుందన్నారు. దేశసేవలకు కావల్సిన లక్షణాలను సైనిక్ స్కూళ్లలో నేర్పాలంటే ప్రైవేటీకరణను వెనక్కితీసుకోవాలని కోరారు ఖర్గే. లేదంటే దాదాపు 62 శాతం స్కూళ్లు బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలే నడుపుతారని లేఖలో పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్రం మండిపడింది. ఎలాంటి రాజకీయ, సైద్ధాంతిక సంస్థలు ఎంపిక ప్రక్రియను ప్రభావితం చేయబోవని తెలిపింది రక్షణ శాఖ. కాంగ్రెస్ చేసిన ఆరోపణలన్నీ తప్పుదోవ పట్టించేవిధంగా ఉన్నాయని మండిపడింది. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలన్నీ అసంబద్ధమైనవని ఖండించింది. విద్యారంగంలో అనుభవం ఉన్న సంస్థలతో వంద పాఠశాలలను ఏర్పాటు చేసే పథకాన్ని కేంద్రం ప్రారంభించిందని తెలిపింది. 500 దరఖాస్తులను స్కాన్ చేస్తే.. కేవలం 45 స్కూళ్లకే ఆమోదం లభించిందని స్పష్టం చేసింది రక్షణ శాఖ. అవి కూడా తాత్కాలికమైనవేనని.. వాటిపైన పర్యవేక్షణ ఉంటుందని పేర్కొంది

# వియత్నాంలో కోటీశ్వరురాలికి మరణ శిక్ష



వియత్నాంలో ప్రజల్ని మోసం చేసిన కోటీశ్వరురాలు ట్రువాంగ్ మైలాన్‌కు అక్కడి కోర్టు మరణ శిక్ష విధించింది. 2012-2022 మధ్యకాలంలో ఆమె వేలాది నకిలీ సంస్థల్ని స్థాపించి వాటి ద్వారా రూ.లక్ష కోట్ల(2022లో వియత్నాం స్థూలదేశీయోత్పత్తిలో ఇది 3శాతం) అవినీతికి పాల్పడ్డారు. ఈ కేసుపై విచారణ చేస్తున్న హో చిన్ మిన్ నగరంలోని కోర్టు, మైలాన్‌కు మరణశిక్ష విధిస్తున్నట్లు తాజాగా తీర్పు చెప్పింది.

# 'మూడో దశ' ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

మూడో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని(యూటీ) 94 నియోజకవర్గాలకు వచ్చే నెల 7న పోలింగ్ జరగనుంది. గుజరాత్‌కు మూడో దశలోనే పోలింగ్ పూర్తికానుంది. రాష్ట్రంలో మొత్తం 26 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా, అన్ని స్థానాలకూ ఇదే దశలో పోలింగ్ జరగనుంది. గుజరాత్‌తోపాటు కర్ణాటకలోకి 14 స్థానాలు, మహారాష్ట్రలోని 11 నియోజకవర్గాలు, యూపీలో 10 సీట్లు, మధ్యప్రదేశ్‌లో 8 స్థానాలు, ఛత్తీస్‌గఢ్‌లో 7 స్థానాలు, బిహార్‌లో 5 స్థానాలు, అసోం, బెంగాల్‌లో నాలుగేసి నియోజకవర్గాలు, గోవా, దాద్రా నగర్ హవేలి అండ్ డామన్ డయ్యూలోని రెండేసి స్థానాలు, జమ్మూ కశ్మీర్‌లో ఒక్కో స్థానానికి మూడో దశలో పోలింగ్ జరగనుంది.

లోక్‌సభ ఎన్నికల 'మూడో దశ' షెడ్యూల్

నోటిఫికేషన్: 12 ఏప్రిల్, 2024

నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: 19 ఏప్రిల్

నామినేషన్ల పరిశీలన: 20 ఏప్రిల్

ఉపసంహరణకు ఆఖరు తేదీ: 22 ఏప్రిల్

పోలింగ్ తేదీ: 07 మే

కౌంటింగ్/ఫలితాలు: 04 జూన్

# సిక్కిం అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల

ఏప్రిల్ 19న తొలి దశలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు 32 సీట్ల అసెంబ్లీకి పోలింగ్ జరగనుంది. అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సిట్టింగ్ ఎంపీ ఇంద్ర హంగ్ సుబ్బా సిక్కింలోని ఏకైక లోక్ సభ స్థానానికి పోటీ చేయనున్నారు. ఇకపోతే ప్రతిపక్ష పార్టీ సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ అసెంబ్లీ ఎన్నికల కోసం 26 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఏకైక లోక్ సభ స్థానానికి మాజీ ఎంపీ ప్రేమ్ దాస్ రాయ్ ఎస్డీఎఫ్ తరఫున బరిలో ఉన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళు లర్పించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



మహాత్మా జ్యోతబా పూల జయింత వడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అందరు మహిళలు చదువుకుంటే కుటుంబంతో పాటు, సమాజం అభివృద్ధి చెందుతుందని భావించిన కార్యోన్ముకులు కావడంవల్లే నేడు మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించారని, ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని, మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.21 వేలకు ఈపీఎఫ్ఓ వేతన పరిమితి పెంపు!




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ వేతన పరిమితిని పెంచాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే కొత్త ప్రభుత్వంలో దీనిపై నిర్ణయం వెలువడొచ్చని సమాచారం. ప్రస్తుతం ఈ పరిమితి రూ.15 వేలు కాగా ఆ మొత్తాన్ని రూ.21 వేలకు పెంచనుంది. వేతన పరిమితిని పెంచడం వల్ల ఉద్యోగులకు మేలు జరుగుతుండగా, ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగంపైనా ఆ భారం పడనుంది. ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితిని చివరిసారిగా 2014లో సవరించారు.

# జనసేన పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారం



**అక్షరవిజేత,పాయకరావుపేట:**
మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ రాజయ్యపేట గ్రామంలో గురువారం జనసేన పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షులు యగదాసు నానాజీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. పార్టీ కరపత్రాలను పంచుతూ ఈ ఎన్నికల్లో టిడిపి, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనసేన, బిజెపి, టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుపైన, ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ కు కమలం గుర్తుపైన ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడారి శ్రీను, వంకా శివ, మద్దాల బాబూరావు, తాడిపత్రి నాగేశ్వరరావు, కీర్తి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారం



**అక్షరవిజేత,పాయకరావుపేట:**
మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ రాజయ్యపేట గ్రామంలో గురువారం జనసేన పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షులు యగదాసు నానాజీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. పార్టీ కరపత్రాలను పంచుతూ ఈ ఎన్నికల్లో టిడిపి, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనసేన, బిజెపి, టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుపైన, ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ కు కమలం గుర్తుపైన ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడారి శ్రీను, వంకా శివ, మద్దాల బాబూరావు, తాడిపత్రి నాగేశ్వరరావు, కీర్తి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కు కలెక్టర్ సాదర స్వాగతం



**అక్షర విజేత విశాఖ బ్యూరో:**
ఆంధ్ర ప్రదేశ్ సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా ను విశాఖ జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ ఇతర ఉన్నతాధికారులు అగనంపూడి వద్ద కలిసి సాధన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న జిల్లాల్లో చేపడుతున్న చర్యలను సాధారణ పరిశీలకులకు కు పోలీస్ కమిషనర్ తో కలిసి జిల్లా కలెక్టర్ వివరించారు, ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉండి టీడీపీ శ్రేణుల్లో అసమ్మతి సెగలు

- టిడిపిజిల్లా అధ్యక్షురాలు తోట .సీతారామలక్ష్మి ఇంటిని ముట్టడించిన పార్టీ శ్రేణులు
- నడిరోడ్డుపై వంటావార్పు కార్యక్రమం
- మంతెన రామరాజుకు టికెట్ ఇవ్వాలని డిమాండ్
- రామరాజుకు మద్దతుగా అనుచరుల ర్యాలీ
- ఉండిటికెట్ రఘురామకు ఇస్తారన్న ప్రచారం....!



**అక్షర విజేత, భీమవరం:**
పశ్చిమ గోదావరి జిల్లా ఉండి టిడిపి లో అసమ్మతి సెగలు కొనసాగుతున్నాయి. ఇటీవల టిడిపిలోచేరినకనుమూరిరఘురామకృష్ణం రాజుకు ఉండి టికెట్ కేటాయిస్తారు అన్న ప్రచారంతో ఉండి టిడిపి పార్టీ శ్రేణుల్లో భయాందోళనలు నెలకొన్నాయి .మంతెన రామరాజు అనుచరులు రామరాజుకు మద్దతుగా భారీ ర్యాలీతో తెలుగుదేశం పార్టీ మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఇంటిని ముట్టడించారు మంతెన రామరాజుకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు అనంతరం నడిరోడ్డుపై వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు అనంతరం రాజ్యసభ సభ్యురాలు టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోటసీతారామలక్ష్మి మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న మనిషికి పార్టీ టికెట్ కాదని వేరొకరికి ఇవ్వడం అనేది చాలా బాధాకరమైన విషయం. ఈ విషయం పట్ల తీవ్ర మనస్తాపం చెంది పార్టీ శ్రేణులు ఇక్కడికి రావడం జరిగింది ప్రజల్లో ఉన్న మనిషికి మళ్లీ ఆ స్థానం లేదంటే చాలా బాధాకరమైన విషయం ఈరోజు ఉండి కార్యకర్తల్లో గాని పార్టీ శ్రేణుల్లో గాని కనబడుతూ ఉంది మీరెవరు ఈ విషయంపై ఎవ్వరు నిరాశ చెందవద్దు. తెలుగుదేశం అంటే ఒక కమిట్మెంట్ కలిగిన పార్టీ ,క్రమశిక్షణ కలిగిన పార్టీ మన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరికి న్యాయం చేసే మనిషి అధికారంలో ఉన్న లేకపోయినా పోరాడా మనిషి చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని చంద్రబాబు దగ్గరకు తీసుకువెళ్లి అలాగే మన ఉండి నియోజకవర్గానికి తప్పనిసరిగా న్యాయం జరుగుతుంది అని తోట సీతారామలక్ష్మి హామీ ఇవ్వడం జరిగింది.

# జనసేన పార్టీ లీగల్ టీమ్ నియామకం....!

- న్యాయపరంగా అండగా ఉంటాం .. ఉండపల్లి



**అక్షర విజేత, భీమవరం:**
ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ ప్రతి నియోజకవర్గానికి లీగల్ టీమ్ ను నియమించింది. భీమవరం నియోజకవర్గం లీగల్ టీమ్ బాక్ అండ్ సపోర్ట్ గా ఉండపల్లి రమేష్ నాయుడు, సభ్యులుగా సుంకర ఎస్ చంద్ర, లీలా ఫణి శ్రీరామ్, ఎస్ కల్పనలను రాష్ట్ర చైర్మన్ సాంబశివ ప్రతాప్ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా లీగల్ ఇన్ ఛార్జ్ ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు విజయానికి కృషి చేస్తూ జనసైనికులకు, వీర మహిళలు న్యాయ సహాయం అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. న్యాయపరంగా ఏ ఇబ్బందులు వచ్చిన అన్నివేళలా జనసేన లీగల్ సెల్ అండగా ఉంటామని, ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని అన్నారు. అనంతరం జనసేన నాయకులు భీమవరం నియోజకవర్గం లీగల్ టీమ్ ను కలిసి అభినందించారు. కార్యక్రమంలో చల్లా రాము, కొప్పినిడి బాబీ, ఆర్ఎస్ఆర్, కోయ రాంబాబు, మునగాల సంజయ్, మాటపర్తి ఏసు, ఇనుకొండ బొగేశ్వరరావు, మాదాసు బాబీ, కోయ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రిమోట్ సెన్సింగ్ ద్వారా సేకరించిన ఇమేజెస్ ని నూతన టెక్నాలజీతో వేగంగా గుర్తించవచ్చు....

**అక్షర విజేత ,భీమవరం:**
రిమోట్ సెన్సింగ్ ద్వారా సేకరించిన ఇమేజెస్ ని మిషన్ లెర్నింగ్ అల్గా రెధ్మ్స్ నూతన టెక్నాలజీతో వేగంగా గుర్తించవచ్చునని పరిశోధన చేసిన ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవరెడ్డి రవిబాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరఫున సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ రవిబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు దేవరెడ్డి మాట్లాడుతూ ఏరియల్ వ్యూ ఇమేజెస్లో ఆబ్జెక్ట్ డిటెక్షన్ అనేది కంప్యూటర్ విజన్ రంగంలో చాలా కాలంగా సవాలుగా ఉంది. ప్రత్యేకించి, మానవులు, భవనాలు, నీటి వనరులు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే ట్రాక్లు మరియు కొండలు మొదలైన వస్తువులు వేరు వేరు నిర్మాణ ఆకృతులను కలిగి ఉన్నందున ఏరియల్ వ్యూలో వాటిని గుర్తించడం లో ఈ పరిశోధన క్లిష్ట త ను తగ్గింస్తుంది అని చెప్పారు. మరియు లక్ష్యాలను చేధించడానికి విమానాలు లేదా డ్రోన్లతో సైనిక ఉపయోగ నిమిత్తం ఆబ్జెక్ట్ డిటెక్షన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. ఆబ్జెక్ట్ డిటెక్షన్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ , "కంప్యూటర్ విజన్ కోసం మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్ల సహాయంతో వైమానిక వీక్షణ చిత్రాలను విశ్లేషించి ఏరియల్ వ్యూ నుండి టార్గెట్ లొకేషన్లోని వస్తువులను గుర్తించడానికి మెషిన్ లెర్నింగ్ మోడల్లను ప్రతిపాదించడం జరిగింది" అని అన్నారు. కంప్యూటర్ విజన్ అనేది కంప్యూటర్ సైన్స్ మరియు రోబోటిక్స్లో అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇది వివిధ అప్లికేషన్లతో మంచి భవిష్యత్తు మరియు విస్తృత పరిధి ఉన్నందున ఈ డొమైన్పై దృష్టి పెట్టాలని పరిశోధకులకు సలహా ఇచ్చారు అన్నారు. దీనికి సంబంధించి' సి.బి.ఐ.ఆర్ సిస్టం యూజింగ్ ఎన్ఎస్ఎంబుల్ ఎన్ హాన్సడ్ ఏ బి సి విత్ రిలేటెడ్ ఎడ్జ్ క్లస్టర్ క్లస్టర్డ్ పిక్సెల్ ఎక్స్ట్రాక్షన్ అండ్ ఇంటర్ లింక్డ్ ఫ్యూచర్ కొర్రి ఆన్ రిమోట్ సెన్సింగ్ ఇమేజెస్" అనే అంశంపై డాక్టర్ అట్లూరి శ్రీకృష్ణ పర్యవేక్షణలో తాను చేసిన పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తనకు డాక్టరేట్ ప్రధానం చేసిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబును కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ ,తదితరులు అభినందించారు.



డాక్టరేట్ పొందిన దేవి రెడ్డి రవిబాబును సత్కరిస్తున్న కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ఆర్కె నిశాంత్ వర్మ

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే కి నివాళులు.....

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్....



**అక్షర విజేత, భీమవరం:**
గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతులు శాఖ ఆధ్వర్యంలో జ్యోతీబా పూలే 198 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జ్యోతిబా పూలే చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని తెలిపారు. మహాత్మ జ్యోతి బా పూలే గారు 21 సంవత్సరాల వయసులో అట్టడుగు వర్గాల బాలికల చదువు కోసం 1848 సంవత్సరం లో మొదటి సారిగా బాలికలకు పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. చదువుతో నే మహిళలు ఆర్థికంగాను అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని, ఆరోజుల్లో బాలికలకు చదువు నేర్పడానికి ఉపాధ్యాయులు దొరకడం చాలా కష్టమయ్యింది.అందువల్ల ముందుగా భార్య కు చదువు నేర్పించారు. సావిత్రిభాయ్ ని ఉపాధ్యాయురాలుగా నియమించడం జరిగిందన్నారు. ఆయన ఆలోచనల ప్రభావంతో విద్య, వ్యవసాయం, కులవ్యవస్థ, వితంతువులకు చేయూత మహిళల కు విద్య అస్పృశ్యత నివారణ వాటి పై ఎక్కువ ప్రభావం చూపిందన్నారు. దేశం ప్రగతి పథంలో పురోగమించాలంటే అన్నింటికంటే ముఖ్యం చదువుని ఒక నిర్ణయించారు. తన కోసం జీవించడం కంటే సమాజం కోసం,దేశం కోసం జీవితాన్ని అంకితం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్ఫూర్తి గా తీసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పని చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగంలో బీసీలు కూడా సమాన హక్కులు కల్పించిన నాయకుడు జ్యోతిబా పూలే గారిని తెలిపారు. 2024 మే 13 న జరగనున్న ఎన్నికల లో కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనే యువత కులాలు, మతాలు,పార్టీలు చూడకుండా, ప్రబోవాలికి లొంగకుండా బా ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు.

గతంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటింగ్ శాతం తక్కువుగా నమోదు అవుతుందని, ఈ సారి ఓటింగ్ శాతాన్ని 90 శాతం పెంచేందుకు అందరు ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.గణపతి రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సహాయ అధికారి కలిదిండి వేంకటేశ్వర రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 299 ద్వారా..10 లక్షల జీవిత బీమా పొందండి!

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అతి తక్కువ ప్రీమియంతో కొత్త ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. దీనిని 18 నుంచి 65 ఏళ్ల మధ్య ఉన్న ఎవరైనా తీసుకోవచ్చు.

ఇందులో ఏడాదికి రూ.299, రూ. 399 వంటి తక్కువ ప్రీమియంతో రూ.10 లక్షల బీమా పొందవచ్చు. ప్రమాదంలో మరణిస్తే, శాశ్వత అంగవైకల్యం, ఏదైనా అవయవం కోల్పోవడం, పక్షవాతం వచ్చినప్పుడు ఈ పాలసీ తీసుకున్న వారికి 10 లక్షల రూపాయలు చెల్లిస్తారు.

ఈ పాలసీ కోసం సమీపంలోని పోస్టాఫీసును సంప్రదించడం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన సర్నాల తిరుపతిరావు

**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి:**
రంజాన్ పండుగ సందర్భంగా మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి స్వర్ణాల తిరుపతిరావు, మరియు జోగి రాము, అక్కడ ఉన్న మసీదుకు హాజరై ముస్లిమ్ మత పెద్దలు చే ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లా ఆశీస్సులు మనందరికీ ఎప్పుడు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగి రాము, పామటి కోటేశ్వరావు, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్స్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులకు, అందరికీ మరి ఒకసారి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్‌కు 6000 మంది భారత కార్మికులు

హమాస్‌తో యుద్ధం కారణంగా సంక్షోభంలో చిక్కుకున్న ఇజ్రాయెల్‌ను భారత్ ఆదుకోనుంది. ఆ దేశానికి 6,000 మంది కార్మికులను ఏప్రిల్, మే నెలలో ఇజ్రాయెల్ పంపనుంది. వీరందరినీ ప్రత్యేక విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కార్మికుల ప్రయాణ ఖర్చుల్లో రాయితీ ఇవ్వాలని ఇజ్రాయెల్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పటికే 900 మంది భారత కార్మికులు అక్కడికి చేరినట్లు ఆ దేశ ప్రభుత్వం వెల్లడించింది.

అక్షర విజేత

శుక్రవారం, ఏప్రిల్ 12, 2024

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**అక్షర విజేత,ప్యాపిలి:**
స్థానిక మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలో ఉదయం 7 గంటలకు కిందిగేరి నుంచి ముస్లిం సోదరులు తక్బీర్ పఠిస్తూ ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలో ప్రభుత్వ ఖాజీ, హాఫిజ్ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఈద్ ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం హాఫిజ్ రంజాన్ ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆకలిదప్పులతో పేదలు పడుతున్న బాధలు స్వయంగా తెలుసుకోవాలన్నదే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా తనకున్న దానిలో కొంత పేదలకు దానం చేయాలన్న గుణం అలవడుతుందన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండల పరిధిలోని జలదుర్గం, రాచర్ల, పోతుదొడ్డి, చిన్న పొదిల్ల, పెద్దపొదిల్ల, ఏనుగుమర్రి, కొమ్మేమర్రి, నేరేడుచర్ల, మెట్టుపల్లి తదితర గ్రామాల్లోనూ రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఎయిమ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి.

**అక్షర విజేత: చింతలపూడి :**
పూలే జయంతి స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీలు ఐకమత్యం పాటించాలని కాకర్ల సత్యనారాయణ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు, ఎయిమ్ నాయకులు సంయుక్తంగా



పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల సత్యం మాట్లాడుతూ పూలే జయంతి సందర్భంగా ఈరోజు మహారాష్ట్రలో పండగ వాతావరణం నెలకొందని అదేవిధంగా మనం కూడా ఐకమత్యంతో పూలే జన్మదినాన్ని జరుపుకోవాలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. పూలే సేవలు ప్రశంసనీయమని వాటిని మనం ప్రజలలోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ఉందని అన్నారు. 1890లో పూలే మరణించారు .98 లో అంబేద్కర్ జన్మించారు. పూలేని అంబేద్కర్ గురువుతో పోల్చారు. పూలే ఆశయాలను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కలుకుర్తి నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్. కొవ్వూరు కృష్ణ, బుచ్చిబాబు ,పాల్ ఆశ, బీసీ నాయకులు పులిగడ్డ ప్రసాద్, ఉమామహేశ్వరరావు, వెంకటరాజు, శరత్, జోషి మొదలగువారు పాల్గొన్నారు.

# వైద్యశాలకు అంబులెన్స్ అందజేత





**అక్షరవిజేత,శ్రీశైలం :**
శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు గురువారం కామినేని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.శశిధర్, రూ.50 లక్షల విలువ కలిగినఅత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన అంబులెన్స్ ను విరాళంగా అందజేశారు.ఈ అంబులెన్సులో వెంటిలేటర్, మానిటర్, డిఫిబ్రేటర్, సిరంజి పంపు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ దేవస్థానం వైద్యశాల ద్వారా స్థానికులకు మరియు యాత్రికులకు మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతోందన్నారు.అవసరం మేరకు మెరుగైన చికిత్సల కోసం రోగులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అత్యాధునిక వైద్యసదుపాయాలు కూడిన ఈ అంబులెన్స్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. వైద్య సేవలు అందించడం కోసం దేవస్థానం ప్రాణదానట్రస్టును కూడా నిర్వహిస్తున్నదన్నారు. వైద్య పరికరాలను ఔషధాలను దాతలు విరాళంగా అందజేయవచ్చని అన్నారు.30 పడకల వైద్యశాల నిర్మాణం కోసం దేవస్థానం చర్యలు చేపట్టిందన్నారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు కామినేని ఆసుపత్రివారికి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వామివార్ల ప్రసాదాలను, స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందజేయడం జరిగింది.గంగాధరమండపం వద్ద ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి అంబులెన్స్కు వాహన పూజ నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు,ప్రజాసంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు, సహాయ ప్రజాసంబంధాల అధికారి ఎస్. శివారెడ్డి, మరియు కామినేని వైద్యశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటు వేయండి:: కేకే రాజు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::**
వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేసి ఆదరించాలని విశాఖపత్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు విజ్ఞప్తి చేశారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతమ్మధార రైతు బజార్ మరియు జిమ్ లను గురువారం ఆయన సందర్శించారు, పలువురు చెరువు వ్యాపారులతో పాటుగా వినియోగదారులతో కొంతసేపు ముచ్చటించారు, ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతి రహిత పాలన అందించామని, కుల మత రాజకీయాల అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకి చేరవేశామని ఆయన గుర్తు చేశారు, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కేకే రాజు కోరారు, ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, జె సి ఎస్ మండల అధ్యక్షులు జీవీ రమణి, ఏసీఎస్ మండల కన్వీనర్ కరి మురళీకృష్ణారెడ్డి, డైరెక్టర్ రాయుడు శ్రీను, ఎం సుశీల్, జ్ఞానేష్, బి గోవింద్, వార్డు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొత్స ఝాన్సీ లక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పేడాడ

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**
విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మికి జన్మదినం సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, మరియు రాష్ట్ర మహిళా



విభాగం ఉపాధ్యక్షురాలు రమణి కుమారి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కొండపల్లి మున్సిపాలిటీలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గేటు ఏరియా నుంచి పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మైలవరం



తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తన్నీరు రమాదేవి , గుంజా గౌరీ, గుంజా లక్ష్మి, దండుగుల లక్ష్మి, కంటా లింగమ్మ , సావిత్రి , టి.కుమారి, ఎల్ జానకి , ఎస్ కళ్యాణి, శోభ, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నాయకులు కోట్ల రాజు, వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 471 నెం సచివాలయంలో నలుగురు వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



**అక్షర విజేత గోపాలపట్నం::**
గ్రేటర్ విశాఖ 91వ వార్డు బాజీ జంక్షన్ 471 సచివాలయం నకు సంబంధించిన నలుగురు వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు, ఈ సందర్భంగా ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావును కలిసి స్వచ్ఛందంగా వాలంటీర్లుగా సేవలు చేస్తున్న మమ్మల్ని టిడిపి పార్టీ వారు చాలా ఇబ్బందులు పెడుతున్నారని అందుచేత మేమందరము కలిసి మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని సీఎం జగన్మోహన్ రెడ్డి మా మీద పెట్టుకున్న నమ్మకానికి కృతజ్ఞతగా వాలంటీర్లు అందరము రానున్న ఎన్నికలలో పార్టీ జెండా చేతపట్టి వైఎస్ఆర్సిపి హయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత మా భుజస్కందాల మీద వేసుకొని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ ని విశాఖ ఎంపీ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మిని రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని అన్నారు, కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**అక్షరవిజేత,రెంటచింతల:**
పవిత్ర ఖురాన్ గ్రంథం ఉద్భవించిన మాసంలో ముస్లిం సోదరులు అనుసరించే కఠోర ఉపవాసదీక్షలు, ప్రార్థనలు,జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని వైకాపా పల్నాడు జిల్లా



అధ్యక్షుడు,నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మసీదుల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు.తుమ్మకోటలోని ఆలంగిర్ మసీదు,రెంటచింతలలో జామియా మసీద్ లలో నిర్వహించిన ప్రార్థనల్లో విశేషంగా ముస్లిం సోదరులు పాల్గొన్నారు.అనంతరం ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నావే రంజాన్ పర్వదినమన్నారు.రెంటచింతలలో జరిగిన వేడుకల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు,ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను,జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయన్నారు. సహనం,పరోపకారం,త్యాగం వంటి మానవీయ విలువలను పెంపొందించే రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొని అల్లా దీవెనలు అందుకోవటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.నెలరోజుల ఉపవాస ప్రభావం భావి జీవితంలో ప్రతిఫలించి,రంజాన్ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని మనసారా ఆకాంక్షించిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మసీదులు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబై నూతన శోభతో వెలుగొందాయి. వేడుకలలో ఎమ్మెల్యే వెంట వైకాపా నాయకులు పూజల రామయ్య,మద్దిరాల కృష్ణారెడ్డి,ఏరువ శౌర్రెడ్డి, ఉమా,ఎంపీపీ సంపూర్ణమ్మ, పల్నాడు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి చౌడేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమ కెరటం జ్యోతిరావు పూలే

## –గొల్లపూడి లోని టీడీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి:**
సామాజిక ఉద్యమ కెరటం గా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి లో తెదేపా కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ పూలే అంటూ నినదించారు.మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..మహాత్మా జ్యోతిరావ్ పూలే వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణ కు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన





సేవలను గుర్తు చేసుకున్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘసంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడ ని గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే కు కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ఘన నివాళులర్పించారు.

# గోకవరం లోఘనంగా రంజాన్ వేడుకలు.

**అక్షర విజేత ,గోకవరం:**
ప్రేమానురాగాలు ఆప్యాయత కలిగిన పవిత్ర పండుగ రంజాన్ పండుగని కుల మతం భేదం లేకుండా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆ అల్లాను ప్రార్థించుకోవడం జరిగిందని గోకవరం మసీద్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లా



మండల కేంద్రం గోకవరం జుమ్మా మసీదులో ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు రంజాన్ పండుగ సందర్భంగా గోకవరం మండలంలో ఉన్న ముస్లిం సోదరులందరూ జుమ్మా మసీదుకు చేరుకొని ఒకే చోట అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో నమాజ్ చదువుకున్నారు ఈ ప్రత్యేక నమాజ్ లో విశేష సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోకవరం మసీదు పెద్దలు మాట్లాడుతూ..30 రోజులు కట్టిన ఉపాక్ష దీక్ష చేసి రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని పేర్కొన్నారు అదేవిధంగా రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశం కులమతం భేదం లేకుండా అందరూ ఐక్యతతో అందరూ సోదరా భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆ అల్లాని కోరుకోవడం జరిగిందని తెలిపారు రంజాన్ మాసంలో ఎక్కువగా దానధర్మాలు చేస్తూ ఉంటారని చెప్పారు ఆకలి యొక్క విలువలను తెలుసుకొని ఆకలితో ఉన్న వారిని ఆకలి తీర్చేందుకు ఈ రంజాన్ అవతరించిందని పేర్కొన్నారు. ఈ రంజాన్ వేడుకలు గోకవరం మండలంలో ఉన్న ముస్లిం సోదరులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కార్యక్రమాన్ని మన ఇంట్లో శుభకార్యంగా భావించాలి

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..!
## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్....!



**అక్షర విజేత, భీమవరం:**
స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలదండలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, గ్రంధి రవితేజ, గ్రంధి సునీల్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య,జేఏసీ కన్వీనర్లు నల్లం రాంబాబు, ఏఎస్ రాజు, నాగరాజు శ్రీనివాసరాజు, కామన నాగేశ్వరరావు, కోడె యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, గూడూరి జగదీష్, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, వేండ్ర విజయదుర్గ, గంటా సుందర కుమార్, జంగం మాణిక్యాలరావు, కొల్లి ప్రసాద్, వస్త్రాల రవి, షేక్ అన్సారి, యర్రంశెట్టి కొండ, కొమ్ము శ్రీనివాస్, ముత్యాల రామారావు, చెల్లంకి గిరి, ముద్దల కరుణ్ కుమార్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, బొర్రా వాసు, స్వాతి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు అన్ని విధాలుగా పైకి రావాలి...
### -రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**అక్షర విజేత, భీమవరం:**
ముస్లిం సోదరులు అన్ని విధాలుగా పైకి రావాలని, మీకు కచ్చితంగా అల్లా ఆశీస్సులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. నరసయ్య అగ్రహారంలోని సున్ని జామియా మజీద్ లో గురువారం జరిగిన రంజాన్ వేడుకలలో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని లక్ష్యాలను సాధించేదిశగా కృషి చేయాలని, అల్లా ఆశీస్సులు మీకు ఉంటాయని అన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కేకే రాజు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::**
విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థి వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా చేస్తున్న ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు, గత ఐదు సంవత్సరములుగా నియోజకవర్గంలో ఆయన చేస్తున్న కార్యక్రమాలను చూసి నియోజకవర్గ ప్రజలు మా మద్దతు మీకే అంటూ భరోసా ఇస్తున్నారు, ఈ సందర్భంగా కేకే రాజు నియోజకవర్గంలో గడపగడపకు తిరిగి ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన మేలును మీరు మర్చిపోకుండా మరల నియోజకవర్గంలో నాకు అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మికి మద్దతు తెలుపుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించడం ద్వారా మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు, ఈ మేరకు జీవీఎంసీ 46వ వార్డు పరిధి కైలాసపురం జంక్షన్ సూరిబాబు నగర్, తదితర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ తో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు, సంక్షేమ పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని ఉద్ఘాటించారు, ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు, బి గోవింద్, కే చిన్న, జి అప్పారావు, ఎస్ కృష్ణ, దూది నరసింగరావు, కే ఈశ్వరరావు, కె లావణ్య, కే రామారావు, ఎస్ రామారావు, ఎన్ వి రమణ, కే శ్రీను, ఆటో సాయి, బొట్ట రాజు, వెంకటరావు, అన్నపూర్ణ, దేవి ,వరలక్ష్మి, విజయలక్ష్మి, సీనియర్ నాయకులు ఎం సునీల్ ,అంబటి శైలేష్ ,బి గోవిందు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి :**
ప్రతి కార్యక్రమాన్ని మన ఇంట్లో శుభకార్యం లాగా భావించి ఎవరికి వారు స్వచ్ఛందంగా తరలి రావడంతో పాటు భారీగా జన సమీకరణ కూడా చేయాలని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ గొల్లపూడి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కొండపల్లి మున్సిపాలిటీ బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..ముందుగా శంఖారావం కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలన్నారు. ఇదే సందర్భంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. వాలంటీర్లకు రూ.10 వేలు, పింఛన్లు రూ4,000లు, దివ్యాంగులకు పెన్షన్ రూ.6000లు, రాష్ట్రంలో మహిళలకు నెలకు రూ.1500లు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు రూ.3000ల నిరుద్యోగ భృతి, తల్లికి వందనం– ఒకో బిడ్డకు రూ.15000లు, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా రూ.20 వేలు, ఉద్యోగాలు కల్పన, మెగా డీఎస్సీ తదితర పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 14న మైలవరంలో జయహో బీసీ సదస్సు, 16న ఎస్సీ సదస్సు నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారు. 22న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు



వెల్లడించారు. వచ్చే 6 రోజులు కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లు పోల్ మేనేజ్మెంట్ను సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో కార్మికులు, శ్రామికులు, ఉద్యోగులు, భిన్న వర్గాల వారు ఎంతో మంది ఉన్నారని గడిచిన ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వాళ్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ విషయాలన్నీ వాళ్లకు తెలియజేయాలన్నారు. అభివృద్ధి లేక సరైన పనులు లేక అందరూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ , పవన్ కళ్యాణ్ కూడా మైలవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు అని పేర్కొన్నారు. అందరూ ప్రణాళికా బద్ధంగా పని చేయాలన్నారు. ఈ 30 రోజులు ఎంతో కీలకమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసేందుకు పనిచేయాలి అన్నారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. కొండపల్లి లో ఇంటింటికి నీటి కుళాయి పథకం, పుర పథకం, అమృత్ పథకం పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీ మహాకూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి లో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి :**
ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి,మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ రంజాన్ పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లిలో కొండపై ఈద్ గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా వారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా వారిని ప్రత్యేకంగా కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బి కాలనీలోని మసీదులో నమాజులో పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. వారితో మిఠాయిలు పంచుకున్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..ముస్లిం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు. పవిత్రతకు, త్యాగానికి, సోదరభావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహమ్మద్ ప్రవక్త చెప్పిన విధంగా నడుచుకోవాలన్నారు. అల్లాహ్ దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## రిమోట్ సెన్సింగ్ ద్వారా సేకరించిన ఇమేజెస్ ని నూతన టెక్నాలజీతో వేగంగా గుర్తించవచ్చు....

**అక్షర విజేత ,భీమవరం:**
రిమోట్ సెన్సింగ్ ద్వారా సేకరించిన ఇమేజెస్ ని మిషన్ లెర్నింగ్ అల్గా రెధమ్స్ నూతన టెక్నాలజీతో వేగంగా గుర్తించవచ్చునని పరిశోధన చేసిన ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవరెడ్డి రవిబాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరఫున సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ రవిబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు దేవరెడ్డి మాట్లాడుతూ ఏరియల్ వ్యూ ఇమేజెస్లో ఆబ్జెక్ట్ డిటెక్షన్ అనేది కంప్యూటర్ విజన్ రంగంలో చాలా కాలంగా సవాలుగా ఉంది. ప్రత్యేకించి, మానవులు, భవనాలు, నీటి వనరులు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే ట్రాక్లు మరియు కొండలు మొదలైన వస్తువులు వేరు వేరు నిర్మాణ ఆకృతులను కలిగి ఉన్నందున ఏరియల్ వ్యూలో వాటిని గుర్తించడం లో ఈ పరిశోధన క్లిష్టతను తగ్గింస్తుంది అని చెప్పారు. మరియు లక్ష్యాలను చేధించడానికి విమానాలు లేదా డ్రోన్లతో సైనిక ఉపయోగ నిమిత్తం ఆబ్జెక్ట్ డిటెక్షన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. ఆబ్జెక్ట్ డిటెక్షన్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ , “కంప్యూటర్ విజన్ కోసం మెషిన్ లెర్నింగ్



అల్గారిథమ్ల సహాయంతో వైమానిక వీక్షణ చిత్రాలను విశ్లేషించి ఏరియల్ వ్యూ నుండి టార్గెట్ లొకేషన్లోని వస్తువులను గుర్తించడానికి మెషిన్ లెర్నింగ్ మోడల్లను ప్రతిపాదించడం జరిగింది” అని అన్నారు. కంప్యూటర్ విజన్ అనేది కంప్యూటర్ సైన్స్ మరియు రోబోటిక్స్ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇది వివిధ అప్లికేషన్లతో మంచి భవిష్యత్తు మరియు విస్తృత పరిధి ఉన్నందున ఈ డొమైన్పై దృష్టి పెట్టాలని పరిశోధకులకు సలహా ఇచ్చారు అన్నారు. దీనికి సంబంధించి’ సి.బి.ఐ.ఆర్ సిస్టం యూజింగ్ ఎన్ఎస్ఎంబుల్ ఎన్ హాన్సడ్ ఏ బి సి విత్ రిలేటెడ్ ఎడ్జ్ క్లస్టర్ క్లస్టర్డ్ పిక్సెల్ ఎక్స్ట్రాక్షన్ అండ్ ఇంటర్ లింక్డ్ ఫ్యూచర్ కొర్రి ఆన్ రిమోట్ సెన్సింగ్ ఇమేజెస్” అనే అంశంపై డాక్టర్ అట్లూరి శ్రీకృష్ణ పర్యవేక్షణలో తాను చేసిన పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తనకు డాక్టరేట్ ప్రధానం చేసిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబును కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ ,తదితరులు అభినందించారు. డాక్టరేట్ పొందిన దేవి రెడ్డి రవిబాబును సత్కరిస్తున్న కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ఆర్కె నిశాంత్ వర్మ)

## తంటికొండలో ఇంటింటా లక్ష్మీదేవి ప్రచారం



**అక్షర విజేత, గోకవరం.**
జగ్గంపేట నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక జ్యోతుల నెహ్రూతోనే సాధ్యమని గోకవరం మండలంలో నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి చేపట్టిన టిడిపి ప్రచార కార్యక్రమం 14వ రోజుకు చేరుకుంది. గురువారం తంటికొండ గ్రామంలో ఇంటింటా టిడిపి ప్రచారం హోరెత్తింది. అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడంతో తంటికొండ గ్రామం లో వీధులన్నీ కనులు విందుగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి ఇంటింటి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రతీ ఒక్కరినీ అభ్యర్థించడం జరిగింది. గ్రామంలో మహిళలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు గోకవరం మండలంలో ఆమె ఇదివరకే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనుభవం, ఇటీవల కాలంలో ఇర్రిపాకలో జరిగిన మహా కుంభాభిషేకం లో పాల్గొన్నటువంటి ప్రతీ మహిళను ఆవిడ ఆప్యాయంగా పలకరించడం వంటి అంశాలు ఆమె ప్రచారం విజయవంతం కావడానికి దోహదపడ్డాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రచారం ఇంటింటికి చేరుకుందని ప్రజలలో అపూర్వ స్పందన కనిపిస్తుంది ఆమె అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి జనసేన ప్రభుత్వం రావాలని ఆమె అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జగన్మోహన్ రెడ్డి పాలనలో భావితరాల భవిష్యత్తు ఏ విధంగా నాశనం అయిందోవారి యొక్క ఆవేదన ను వెలిబుచ్చడం జరిగింది. టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ను అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నవీన్ కుమార్ మేనిఫెస్టో ను ప్రజలకు ఆమె వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జి కొండూరు మండలంలో కొనసాగుతున్న వలసలు



**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి :**
మైలవరం నియోజకవర్గంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. జి.కొండూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు.
విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారందరికీ పసుపు కండువాలు కప్పి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామం నుంచి బేతపూడి కుటుంబ సభ్యులు, జి.కొండూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు కృష్ణవేణి, బేతపూడి చిన నరసయ్య ఆయన అనుచరులు, మువ్వా వంశీ, బడుగు వెంకట్, వంశీ బేతపూడి, సాయితేజ దాదాపు 140 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జి.కొండూరు మండలంలోని కోడూరు గ్రామం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కామల రాము, ముక్కామల రవి, గుడిపూడి నాగేశ్వరరావు, రాజులపాటి నాగరాజు, సింహాద్రి రమేష్, బీరం శ్రీనివాసరావు, కోపూరు లక్ష్మోజి, మూటకట్ల తేజ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరినీ ఉద్దేశించి తెదేపా అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి అధికారంలో రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు

## పవిత్ర దివ్యఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక

–గొల్లపూడి ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనల్లో తెదేపా మాజీ మంత్రి దేవినేని ఉమా



**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం (గొల్లపూడి)రంజాన్ పండుగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు ఏపీ జలవనరుల శాఖ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు 'ఈద్ ముబారక్' చెప్పారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం గొల్లపూడి ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నట్లు దేవినేని ఉమా తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా.దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ, వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలన్నారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ సామరస్యానికి,సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నా, అని అన్నారు.

## కొండపల్లి లో ఘనంగా పూలే జయంతి





**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మహాకూటమిని గెలిపించి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. కొండపల్లి మున్సిపాలిటీలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా ఉమ్మడి అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు, జనసేన జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బొలియాశెట్టి శ్రీకాంత్,తదితర నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఇదే ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీజీ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్ఞాన సముపార్జనతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమని గుర్తించి అందరూ విద్యావంతులు కావాలని ప్రజలను చైతన్య పరచిన గొప్ప దార్శనికత కలిగిన నవయుగ వైతాళికుడు పూలే అని అన్నారు. మహిళల విద్యాభాసంతోనే సమాజ సమగ్ర అభివృద్ధి సాధ్యమని భావించి మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. మహానుభావుల బాటలో అందరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ..............వైసీపీలో చేరిన టిడిపి పట్టణ అధ్యక్షుడు ............. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బుగ్గన ముందే చెప్పిన అక్షర విజేత






**అక్షర విజేత,ప్యాపిలి:** తెలుగుదేశం పార్టీ పట్టణ టిడిపి యువజన అధ్యక్షులు, మండల బాలకృష్ణ ఫాన్స్ అధ్యక్షులు చిన్న సుంకయ్య ఆయన సోదరులు లక్ష్మణస్వామి, వెంకటేశ్వర్లు, పెద్ద సుంకయ్య టిడిపి నుంచి ఆర్థిక మంత్రి బుగ్గన సమక్షంలో గురువారం వైసిపి తీర్థం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని మంత్రి బుగ్గన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి జడ్పిటిసి బో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బో రెడ్డి పుల్లారెడ్డి, రాము , మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, రాజా మురళి, భువనేశ్వర్ రెడ్డి చిన్న రామంజి బోర్రా బ్రదర్స్, కొండయ్య, శివ పాల్గొన్నారు.

## భీమవరం టిడిపి ఆధ్వర్యంలో పూలే జయంతి....



**అక్షర విజేత ,భీమవరం:** భీమవరం నియోజవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించిన అనంతరం టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ భారతదేశంలో పూలే అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహానుభావుడని వారి సేవలను కొనియాడారు. టిడిపి డ్వాక్రా అంగన్వాడీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేరగాని నారాయణమ్మ మాట్లాడుతూ మహారాష్ట్రలో ఏప్రిల్ 11తేదీన జన్మించిన పూలే సామాజికతత్వవేత్తగా ఉద్యమకారుడిగా సంఘ సేవకుడిగా అనేక విశేష సేవలను దేశానికి అందించారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పూలే తన భార్య సావిత్రి అనేకమంది పేదవారికి వి ద్యా బ , ్య స ం చేసరాన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు టిడిపి నాయకులు మైలాభత్తుల ఐజాక్ బాబు చల్లబోయిన గోవింద్ గంటా త్రిమూర్తులు నీలాతి రమేష్ కోండ్రు శ్రీనివాస్ మాంతి గణపతి లంకి చిన్ని విజ్జురోతు రాఘవులు మద్దుల రాము దొంగ వెంకటేశ్వరరావు నేదునూరి గంగాధర్ తిలక్ యలమంచిలి శ్రీనివాస్ పడమట నరసింహామూర్తి పాల వెంకటరామకృష్ణ వీరవల్లి ఉమామహేశ్వరరావు గొలగాని దుర్గాప్రసాద్ విజ్జురోతి త్రిమూర్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపురం పార్లమెంట్ పరిధిలో ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా....? నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా ...!



**అక్షర విజేత ,భీమవరం:** నరసాపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నరసాపురం వైసిపి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. స్థానిక బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో మీడియా సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గూడూరి ఉమాబాల మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ లో ఎప్పుడు ఆర్థికంగా సామాజికంగా బలమైన వారికే కేటాయించిన ఈ సీటును ఎన్నడలే విధంగా జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించాలని సంకల్పంతో బీసీ మహిళనైన నాకు ఎంపీగా పోటీ చేసే అవకాశాలు కల్పించాలని తెలిపారు. గతంలో ఎంపీగా పోటీ చేసి గెలిచిన నాయకులు ఈ ప్రాంతాన్ని వదిలి హైదరాబాద్ ఢిల్లీలో ఉండేవారన్నారు. రఘురాం కృష్ణంరాజు పార్టీ అధిష్టానంతో గొడవ పెట్టుకుని ఈ నాలుగున్నర ఏళ్ళు నియోజకవర్గానికి దూరంగా ఉన్నారని దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి నోచుకోలేదు అన్నారు. అలా కాకుండా తాను గత నాయకుల్ల కాకుండా భీమవరం కేంద్రంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. నాకు సీటు ప్రకటించిన నాటినుండి జిల్లాలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలతోపాటు ఇతర వర్గాల ప్రజల కూడా పూర్తి మద్దతు ప్రకటిస్తారని తెలిపారు. తాను ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రతి గ్రామంలోనూ అన్ని వర్గాలు ప్రజలు ముఖ్యంగా మహిళలు తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికే నరసాపురం పార్లమెంట్ పరిధిలో దాదాపు 80% పైగా ప్రసారం పూర్తి చేశానని త్వరలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తన పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలలోనూ ఎమ్మెల్యేలతో కలిసి ప్రచారం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ప్రధాన సమస్యలైనా ఆక్వా రంగాన్ని ఆదుకుంటామని తెలిపారు. లంకలకోడేరు ప్రాంతంలో తలపెట్టిన మెడికల్ కాలేజ్ పూర్తిచేసేందుకు కృషి చేస్తానన్నారు. తీర ప్రాంతంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మిషన్ జలజీవన్ పథకం ద్వారా విద్య స్వరం లోకల్ నుండి పైప్లైన్ ద్వారా ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ప్రతి నాయకుడు కార్యకర్తను కలుపుకొని పార్లమెంట్లో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటామని తెలిపారు.

## ఈనెల 15 న భీమవరంలో ముఖ్యమంత్రి జగన్ పర్యటన..

–రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**అక్షర విజేత ,భీమవరంటీ :** ఈనెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమవరం వస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర ఎస్ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర భీమవరంలో ప్రవేశిస్తుందని అక్కడి నుండి బస్సు యాత్ర జువ్వలపాలెం రోడ్డు మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకుని అక్కడినుండి బైపాస్ రోడ్డుకి ఆనుకుని ఉన్న బహిరంగ సభ వేదికకు చేరుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన భీమవరంలో భారీ స్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. సుమారు 50 వేల మందికి పైగానే ఈ బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని , కాబట్టి అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, గ్రంధి రవితేజ, గ్రంధి సునీల్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య,జేఏసీ కన్వీనర్లు నల్లం రాంబాబు, ఏఎస్ రాజు, నాగరాజు శ్రీనివాసరాజు, కామన నాగేశ్వరరావు, కోడె యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, గూడూరి జగదీష్, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, వేండ్ర విజయదుర్గ, గంటా సుందర కుమార్, జంగం మాణిక్యాలరావు, కొల్లి ప్రసాద్, వస్త్రాల రవి, షేక్ అన్సారి, యర్రంశెట్టి కొండ, కొమ్ము శ్రీనివాస్, ముత్యాల రామారావు, చెల్లంకి గిరి, ముద్దల కరుణ్ కుమార్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, బొర్రా వాసు, స్వాతి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు

## 91వ వార్డులో ఆనంద్ కుమార్ సతీమణి మాలతి ప్రచారం

**అక్షర విజేత గోపాలపట్నం::** గ్రేటర్ విశాఖ 91వ వార్డు పరిధి లక్ష్మీ నగర్ లో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి మాలతి గురువారం ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె వార్డులో గడపగడపకు తిరిగి నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో పయనించాలి అంటే ఆడారి ఆనంద్ కుమార్ కు అలాగే ఎంపీ అభ్యర్థి అయినటువంటి బొత్స ఝాన్సీ లక్ష్మికి తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పెడాడ రమణకుమారి, 92 వ వార్డు కార్పొరేటర్




బెహారా వెంకట స్వర్ణలత శివ దేవి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, రాష్ట్ర, పార్లమెంటు, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూతు కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం రెబల్ అభ్యర్థిగా సివేరి దొన్ను దొర



**అక్షర విజేత అరకులోయ :** టిడిపి కార్యకర్తలు నాయకుల కోరిక మేరకు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అరకు అసెంబ్లీ టిడిపి పార్టీ నుంచి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని సివేరి దొన్నుదొర స్పష్టం చేశారు. స్థానిక మండల కేంద్రంలో ఆయన నివాసం వద్ద ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులతో చర్చించిన ఆయన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి నుంచి మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. అయితే ఆ తర్వాత కూటమి ఏర్పడడం వల్ల బిజెపికి కేటాయించడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారు. అరకు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందే అభ్యర్థిగా నేను బరిలో ఉన్నానని అటువంటిది తనకు తప్పించి బిజెపికి టికెట్ కేటాయించడం వల్ల టిడిపి నష్టపోవాల్సి ఉంటుందన్నారు. రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది చంద్రబాబు నాయుడుకు గిఫ్టుగా ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొత్స ఝాన్సీ లక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** విశాఖ వైయస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సి లక్ష్మి జన్మదినం సందర్భంగా విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, లాసెన్స్ బె కాలనీలో గల ఝాన్సీ క్యాంపు కార్యాలయానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మేయర్ పుష్పగుచ్ఛాన్ని అందజేశారు, ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ ఆడపడుచు, విద్యావేత్త, ఉత్తమ పార్లమెంటేరియన్ అయినటువంటి ఝాన్సీ లక్ష్మి గెలుపు తధ్యమని అన్నారు, అలాగే ఆమె భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు, అనంతరం జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com